శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త





# రథసప్తమితో ప్రచార పర్వం ప్రారంభించిన ఆదాల



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** పవిత్రమైన రథసప్తమి పర్వదినం రోజున సూర్యభగవానుడు దివ్య ఆశీస్సులతో ఏ కార్యక్రమానికి శ్రీకారం మొదలు పెడితే ఆ కార్యం విజయవంతంలో నడుస్తుంది. రథ సప్తమి నాడు తన రథాన్ని అధిరోహించి ప్రపంచానికి శ్రీ సూర్యభగవానుడు వెలుగులు ఇస్తాడు. శ్రీ సూర్య భగవానుడు దివ్య ఆశీస్సులతో ఆ దేవ దేవుని దివ్య అనుగ్రహంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అవి నీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అరాచకాలకు చరమగీతం పాడి, రూరల్ ప్రజలకు శాంతియుత వాతావ ర ణంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి రెండో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని శుక్రవారం పవిత్ర రథసప్తమి సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారానికి దైవఅనుగ్రహంతో శంఖారావం పూరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ కోడూరుపాడు గ్రామంలోని శివాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ ఏకమై ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి కోడూరుపాడు గ్రామంలోని అన్నికల ప్రచార సమరానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ శాసనసభ్యులుగా ఆదాల ప్రభా కర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుక అందిస్తామని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోకజవర్గంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తత అవసరం



కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిందని, వ్యాధి నిర్ధారణ కేంద్రంలో రుజువైందని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో శుక్రవారం ఇటీవల బర్డ్ ఫ్లూ సోకి కోడిపుంజులు మృతిచెందిన విషయం విధితమే. ఈ మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, ట్రైనీ డీఎస్పీ హేమలత, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్‌లతో సచివాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిందని బోపాల్‌లోని ప్రయోగశాలలో నిర్ధారణ అయిందని, ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ గ్రామంలో పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా 10 ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు కూడా ప్రస్తుతం సహకరించి ఈ వ్యాధి ప్రబలకుండా బృందాలకు సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లకు ఒక ప్రత్యేకమైన గుంట తీసి ద్రావకాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వ్యాధి సోకిన ప్రాంతాల నుంచి 10 కిలోమీటర్ల మేర ఎక్కడా కూడా ఈ 3 రోజుల పాటు కోళ్ల దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచనలివ్వడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఇంటిలో కూడా వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా తగు పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ముఖ్యంగా ఈ బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను చేపల గుంటల్లో వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. దీని వలన పర్యావరణం దెబ్బతినడమే కాకుండా అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమీక్షలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, ఎంపీడీవో శ్రీ రామాంజనేయులు, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, గ్రామ సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పశు వైద్యులు డాక్టర్ ప్రీతి సుధా, డాక్టర్ షబానా, పశు సహాయకులు ఉన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు , భక్తి శ్రద్దలతో గోపూజ



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని వాసవీనగర్‌లో శ్రీసత్యాన్వేషణ ధ్యానమందిరంలో రథసప్తమి పుంస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్దల నడుమ గోపూజా కార్యక్రమాన్ని గురువు గుబ్బా లక్ష్మీనారాయణ, దంపతులు నిర్వ హించారు. విశాఖపట్టణం నకు చెందిన స్వామి రఘునానంద స్వామి యోగసాధకులకు రథసప్తమి విశిష్టత గురించి వివరించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పాల్గొని స్వామిజి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవి శేషయ్య, తిరివీధి రాదాకృష్ణయ్య, యినుగూరు బాలయ్య, దర్శిబాలు, గుబ్బా సురేష్ , గుబ్బా సూరి , యిమ్మడి శెట్టి సుబ్బారావు , గాదంశెట్టి శ్రీనివాసులు, యినుగూరు సుబ్బారావు , బచ్చు సుబ్బారావు తదితరులు పలువురు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని సత్కరించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి16 ప్రభాతవార్త-విద్య** శుక్రవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో తూర్పు రాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఏపి జిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకట్రామిరెడ్డితో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసకువెళ్లగా ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే అన్నీ పరిష్కరిస్తామ న్నారు. జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిణామాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీని అడిగి తెసుకున్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ముఖ్యమంత్రిని శాలువాలు కప్పి, పుష ్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు.

# జంట మహిళల హత్య కేసును చేధించిన నెల్లూరు పోలీసులు




**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మిస్టరీగా మారిన జంట మహిళల అదృశ్యం కేసును నెల్లూరు పోలీసులు చాకచక్యంగా చేధించారు. ఇందుకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. చెముడుగుంట పవన్ కాలానికి చెందిన మేకల జయలక్ష్మీ అలియాస్ జయమ్మ(67), గంగవరపు రాజేశ్వరి అలియాస్ రాజేశ్వరమ్మ (70) అను ఇద్దరు మహిళలు సాయంత్రం 4.30గంటల సమయంలో హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న రవి కూరగాయాల అంగడిలో కూరగాయాలు తెచ్చుకునేందుకు ఇంటి నుండి బయలుదేరి వెళ్లి మరలా తిరిగి రానట్లు ఈనెల 13న వెంకటాచలం పోలీసు స్టేషన్ నందు మేకల జయలక్ష్మీ కుమార్తె అయిన పరిడ అనిల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు చెప్పారు.

కేసు చేధనః సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అడిషనల్ ఎస్పీ సౌజన్య పర్యవేక్షణలో నెల్లూరు రూరల్ డీఎస్పీ పి.వీరాంజనేయరెడ్డి నేతృత్వంలో ఎలాగైన కేసును చేధించాలనే కృతనిశ్చయంతో వెంకటాచలం సీఐ బి.అంకమ్మ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రత్యేక బృందంతో చెముడుగుంట ఏరియాలోని సీసీ కెమెరాలను పరిశీలించగా బుజబుజ నెల్లూరులోని హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న రవి కూరగాయాల అంగడి నడుపుతున్న కప్పిరి గిరీష్‌ను అనుమానించి అతని కొరకు ఆరా తీసి అతనిని కసుమూరు క్రాస్ రోడ్డు వద్ద పట్టుకుని విచారించగా సదరు గిరీష్ తాను చెడు వ్యసనాలకు అలవాటు పడి డబ్బు బాకీ పడినందున ఎలాగైనా డబ్బులు సంపాదించి తన అప్పులు తీర్చుకోవాలనే దురుద్దేశంతో అవకాశం కోసం చూస్తు ఉండగా అతను నడుపుతున్న కూరగాయాల అంగడికి తరచుగా వచ్చే జయలక్ష్మీ, రాజేశ్వరి అనే మహిళలు ధరించిన బంగారు నగలను గమణించి వాటిని దొంగిలించాలని, కుదరకపోతే చంపి అయినా దొంగిలించాలని పథకం వేసుకుని ఎదురు చూస్తూ ఉండగా ఈనెల 12న సాయంత్రం వారు షాపుకు రాగా, వారికి మాయ మాటలు చెప్పి మంచి కూరగాయాలు గోడౌన్ లోపల ఉన్నాయని, వారిని లోపలికి ఒకరి తరువాత ఒకరిని తీసుకుని పోయి, మొదటగా రోకలి బండతో జయలక్ష్మీని కొట్టి చంపి, తరువాత రాజేశ్వరిని లోపలికి తీసుకుని పోయి రోకలి బండతో కొట్టి కత్తితో గొంతు కోసి చంపి వారి వద్ద ఉన్న 9 సవర్ల బంగారు నగలు దొంగిలించి శవాలను అంబాపురం గ్రామ శివార్లలోని జామాయిల్ తోటలోనికి తన ఆటోలో తరలించి డిజిల్ పోసి తగులపెట్టినట్లు తెలియజేశారు. ముద్దాయిని అరెస్టు చేసి దొంగిలించిన బంగారు నగలు, నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసును చేధించుటలో ప్రతిభ కనపరిచి చాకచక్యంగా వ్యవహరించిన వెంకటాచలం సీఐ, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# కోనలో సప్తవాహనాలపై నృసింహుని చిద్విలాసం

## ..గోవింద నామస్మరణలతో మారుమోగిన కోన



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి16ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో శుక్రవారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి రథసప్తమి పర్వదినం సందర్భంగా సప్త(7), వాహనాలపై కోనలోని మాధవీదులలో విహరించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం నిర్వహించి పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు స్వామివారిని చంద్రభప్రభ వాహనంపై వుంచి క్షేత్రోత్సవం నిర్వహించారు. 8 గంటలకు స్వామి వారికి శేషవాహన సేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారికి సింహ వాహన సేవ నిర్వహించారు. మద్యాహ్నం12 గంటలకు స్వామి వారికి అత్యంత్ర ప్రీతప్రాతమైన బంగరు గరుడవాహన సేవ నిర్వహించారు. మద్యాహ్నం2 గంటలకు స్వామి వారి పుష్కరిణిలో స్వామి వారి మూలమూర్తికి, స్వామి చక్రతళ్వార్‌కు చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు రామావతారంలో స్వామి వారికి బంగారు హనుమంత వాహనోత్సవం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి అశ్వ వాహన సేవ నిర్వహించారు. రాత్రి 8 గంటలకు స్వామి వారికి చంద్రప్రభ వాహనోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో 5 రోజుల పాటు స్వామి వారికి నిర్వహించే సప్త వాహన సేవలు ఒకే రోజు జరగడంతో స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున కోనకు చేరుకోని సప్తవాహనాలపై విహరించిన స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు చేసిన గోవింద నామస్మరణలతో కోనలోనికొండకోనలు ప్రతిధ్వనించాయి. పెద్ద ఎత్తున భక్తులు కోనకు రావడంతో దేవస్ధానం డిప్యూటీ కమీషనర్ కె.విజయసాగర్ బాబు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయించి, వారికి కావలసిన, బోజ న, వస ౕతిసౌకర్యాలను ఏర్పాటు చేసారు. స్వామి వారి సప్త వాహన సేవల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలుభక్తులను ఆకట్టుకున్నాయి. స్వామి వారి పూజా, అలంకార కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వామలు మధు స్వామి, శశి స్వామి వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరలు భక్తి శ్రద్దలతో శాస్రోక్తంగా నిర్వహించారు.

# మంత్రి కాకాణిచే మహిళలకు గ్యాస్ పంపిణీ



**మనుబోలు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఈ ఐదు సంవత్సరాల్లో సమగ్రంగా సంపూర్ణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే చెందిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నొక్కివక్కానించారు. స్థానిక కోదండరామపురం దువ్వూరు సుబ్బారెడ్డి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం అక్కడే నెల్లూరుకు చెందిన పీఎం కేఆర్ గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో 82 మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను, సిలిండర్లను, కిట్లను పంపిణీ చేసి ప్రసంగించారు. రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు ఇచ్చిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే చెందిందని గర్వంగా చెప్తున్నట్లు ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఒక సర్వేపల్లిని నెంబరు వన్‌గా అభివృద్ధి చేశారని తెలిపారు. 2019 ఎన్నికలకు ముందు తనను గెలిపిస్తే మట్టి రోడ్డు స్థానంలో సిమెంట్లు వేయిస్తానని చెప్పిన విధంగా పూర్తి చేసి చూపించానని గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. ఇందుకు నిదర్శనగా మనుబోలులో 2కోట్ల 80 లక్షలతో సిమెంటు రోడ్డు పూర్తి చేశామని, రూ. 5.30కోట్లతో సైడు కాలువలను, రూ.3.65కోట్లతో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్, కమ్యూనిటీ హాల్ నిర్మించామని వివరించారు. అలాగే జలజీవన్ మిషన్ కింద రూ.4.20కోట్లతో వాటిని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. అలాగే ప్రహరి గోడలను రూ.40లక్షలతో నిర్మించామని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల రూ.1.25 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. నాడు-నేడుకు సంబంధించి రూ.80లక్షలు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక మనుబోలు గ్రామానికి రూ.18.50 కోట్లు నిధులు వెచ్చించి పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. భారతదేశ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలా మంది ఎమ్మెల్యేలు ఇక్కడ పనిచేశారని, ఇంత పెద్ద స్థాయిలో తాను ఒక్కడే చేశానని వివరించారు. ఒక్క హయాంలోనే ఇన్ని అభిశృద్ధి పనులు చేయగలిగామని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలో భాగంగా వైఎస్సార్ ఆసరా కింద ఇప్పటికే నాలుగు విడతలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేశారని, వైఎస్సార్ చేయూతకు మూడు విడుతలుగా నిధులు చేశామని, మరో విడత త్వరలో వేస్తామని చెప్పారు. అలాగే గ్రామంలో సంబంధించి భూ సమస్యలు, నోషనల్ ఖాతాలు, ఇనామ్ భూములు చక్కబెట్టామని తెలిపారు. అలాగే 882 మంది చుక్కల భూములకు విముక్తి కల్పించామని తెలిపారు. అసైన్డ్‌మెంట్ వెయ్యి మంది రైతులకు 12024 ఎకరాలు పట్టాలు పంపిణీ చేసినట్లు కాకా ణి వివరించారు. అనంతరం సోమిరెడ్డిపై కాకాణి వి రుచుకు పడ్డారు. రైతులకు నీళ్లు ఇస్తే సోమిరెడ్డికి ఇష్టం ఉండదని, కరువు, అకాల వర్షాలతో ఇబ్బం దులు పడాలని సోమిరెడ్డి కోరుకుంటారని విమర్శిం చారు. జగన్‌మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎప్పుడు వర్షాలు కురుస్తాయని, కరువు కాట కాలు ఉండవని తెలిపారు. చంద్రబాబునాయుడు, సోమిరెడ్డి ఉంటేనే కరువు తాండవిస్తుందని విమర్శిం చారు. తన హయాంలో పుష్కలంగా వర్షాలు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించామని మంత్రి తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు ఇచ్చి పూర్తిగా అండగా నిలిచామన్నారు. బండేపల్లి కాలువ గురించి పదేపదే చెబుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయన కొడుకు రాజగోపాల్‌రెడ్డి చెప్పినన్ని సార్లు అక్కడ వెళ్లి పలుగు, పారతో తవ్వి ఉంటే ఈపాటికి తవ్వి ఉంటే పూర్తయిఉండేదని హేళన చేశారు. ఐదు సంవత్సరాలల్లో బండేపల్లి బ్రాంచ్ కాలువ కింద ఒక సెంటు ఎండిపోలేదని, పుష్కలంగా నీరు ఇచ్చామని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి ఒంటరిగా పోటీ చేయలేక జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పొత్తు కోసం ఎదురుచూస్తుందని విమర్శించారు. చంద్రమోహన్‌రెడ్డికి సర్వేపల్లిలో టిక్కెట్ ఉందో లేదో తెలియక బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ కరపత్రాలు పట్టుకుని తిరుగుతున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో తానే గెలుస్తానని, వైకాపా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడం వారికి కండువాలు వేయడం తనకు చేతులు నొప్పులు కలిగిస్తాయని సోమిరెడ్డి చెప్పుకోవడం పట్ల కాకాణి హేళన చేశారు. చెముడుగుంటలో జేసీబీ ఇస్తానని చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరిన కార్యకర్తలందా మళ్లీ తన దగ్గరకు వచ్చి కండువాలు వేయించుకున్నారని కాకాణి సభలో ప్రకటించారు. ముందుగా ఈ కార్యక్రమంలో మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి ప్రతి ఇంటి ముద్దుబిడ్డ కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఐదు సంవత్సరాల్లో ప్రతి ఇంటి చిన్న సమస్యను కూడా కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరిష్కరించారని, 365 రోజులు సర్వేపల్లి ప్రజల పక్షాన పనిచేశారని, ఆయనకు అండగా నిలుద్దామని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ గుండాల వజ్రమ్మ మాట్లాడుతూ టీడీపీలో సర్వేపల్లి నియోజకవర్గానికి ఎవరు అభ్యర్థులో ఇంత వరకు తెలియలేదని అన్నారు. పార్టీ కన్వీనర్ హరగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయమంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ముందుగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పార్టీ కార్యాలయం పూజలు అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు. భారత్ గ్యాస్ డీలర్ పాపసాని ప్రియను సత్కరించారు. అనంతరం పలువురు మహిళలకు గ్యాస్ సిలిండర్లు, కనెక్షన్లను అందజేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ కంచి పద్మమ్మ, నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, ఎంపీటీసీలు దువ్వూరు రాజేశ్వరి, గుండాల శిరీష, వెంకన్నపాలెం సర్పంచ్ తలారి పెంచలమ్మ, వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఆత్మకూరు వెంకటరమణ, వైకాపా నాయకులు ముంగర రవీంద్రరెడ్డి, గుండాల ఆదినారాయణ, నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, వై.మల్లిఖార్జున రెడ్డి, మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి, మన్నెమాల సుధీర్‌రెడ్డి, ఏ.ప్రభాకర్‌రెడ్డి, ఎల్ఎన్‌పురం ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గుంజి రమేష్, పార్టీ నాయకులు ఎస్‌కే చాంద్‌భాషా, కే.మోహన్, బొమ్మిరెడ్డి మధురెడ్డి, కోసూరు కోటేశ్వరగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడేవారికి అండగా మన ప్రభుత్వం- ఆదాల



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. శుక్రవారం ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ రకాల వ్యాధులతో బాధపడి హాస్పిటల్‌లో సొంత ఖర్చులతో చూపించుకున్న 57 మంది బాధితులకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సీఎం సహాయనిధి ద్వారా రూ.57.59 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అందరికి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం 57 మందికి 57.59 లక్షల విలువైన చెక్కులను అందజేస్తున్నామని, మరికొన్ని చెక్కులను కూడా బాధితులకు త్వరలోనే అందిస్తామని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని విధాల సహకరించిన ముఖ్యమంత్రి కార్యాలయం అధికారి హరికృష్ణలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. తమ ఆర్ధిక స్థితిగతులు సక్రమంగా లేనందువల్ల మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని సంప్రదించడం జరిగిందని, వెంటనే తమకు అవసరమైన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులను మంజూరు చేయించిన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి తమ తమ కుటుంబం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులు పాటు చికెన్ దుకాణాలు మూసివేయాలి

**కోవూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకిన కారణంగా జిల్లా కలెక్టర్ ఎస్పి ,జడ్‌పి సిఇఒ ఆదేశాల మేరకు కోవూరు ప్రాంతంలో ఉన్న చికెన్ దుకాణాల యజమానులు మూడు రోజుల పాటు చికెన్ అమ్మకాలు ఆపివేయాలని కోవూరు సి.ఐ టివి శ్రీనివాసరావు తెలిపారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి కోవూరు పట్టణంలోని చికెన్ దుకాణాల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ మూడు రోజుల పాటు చికెన్ దుకాణాలు మూసి వేయాలని ఎవ్వరైనా చికెన్ అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందు బాగంగా మటన్ దుకాణాలు మాత్రం తీసుకోవచ్చునని ఈ సందర్భంగా ఆయన పేర్కున్నారు. మూడు రోజుల తరువాత చికెన్‌దుకాణాలు తెరుచుకోవచ్చునని యజమాన్యానికి సూచించారు. ప్రజలు కూడా మూడు రోజుల పాటు చికెన్ జోలికి వెళ్ళవద్దని ప్రతి ఒక్కరు ఈవిషయంలో సహకరించాలని అన్నారు. ఎస్ఐ రంగనాద్‌గౌడ్ ఉన్నారు.

# జగనన్న ఇళ్లనిర్మాణాల రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి వేగం పెంచండి



నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త జగనన్న ఇళ్ల నిర్మాణాల రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్‌రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అ న్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చు వల్‌గా సమావేశమై చుక్కల భూములు, అసైన్మెంట్ భూములు పంపిణీ, రీసర్వే, జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు, కరువు మండలాల్లో చేపట్టాల్సిన చర్యలు, ఉపాధి హామీపనులు, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నెల్లూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణ, వివిధ శాఖల అధికారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో చుక్కల భూములు, అసైన్మెంట్ భూములు పంపిణీ ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తిచేయాల న్నారు. జిల్లాలో కరువు మండలాలను గుర్తించి ప్రతిపాదనలు పం పాల న్నారు. ఉపాధిహామీ పనులు సక్రమంగా చేపట్టాలని, బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి ద్వామా పిడి వెంకట్రావు, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఎడి హునమాన్‌ప్రసాద్, డిఎంహెచ్వో పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, జిల్లా రిజిస్టార్ బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరుకు చేరుకున్న ఆంధ్రరాష్ట్ర సమితి పొలిటికల్ పార్టీ యాత్ర



**నెల్లూరు టౌన్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** ఏఆర్ఎస్ ఆంధ్రరాష్ట్ర సమితి పొలిటికల్ పార్టీకి,శుక్రవారం నెల్లూరుకు చేరుకుంది.పేదవాడి గుండెచప్పుడు నినాదంతో ఆంధ్రరాష్ట్ర సమితి వ్యవస్థాపకులు జై కోటేశ్వరరావు,నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం వ్యవస్థాపకులు జై కోటేశ్వరరావు మాట్లాడుతూ 9అంశాల ప్రజా ఎదుగుదల మేనిపెస్టోని ప్రజలకు తెలిపారు.అనంతరం తిరుపతి జిల్లా వైపు ప్రయాణం సాగించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆంధ్రరాష్ట్ర సమితి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ఎస్కె నూర్జహాన్

**ఉదయగిరి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వెంగల్రావునగర్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్.నూర్జహాన్ తన తోటి ఉపాధ్యాయుల బృందంతో కలిసి గ్రామంలోని విద్యార్థుల విద్య అభ్యసన తనిఖీ గురించి వారి ఇళ్లను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పించిన పాఠ్యాంశాన్ని మర్చిపోకుండా మరళా మననం చేసుకునే విధంగా వారికి తగిన తసహాసహకారాలు అందిస్తూ పాఠ్యాంశమునందు వచ్చే సమస్యలను వారివారి సబ్జెక్టుల పరంగా ఆయా ఉపాధ్యాయులచేత నివృత్తి చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని,అందుకు వారి తల్లిదండ్రుల నుండి కూడా పూర్తి సహాయసహకారాలు అందుతున్నాయని తెలిపారు.ఈ విధమైన కార్యక్రమం ద్వారా గత ఏడాది వెంగల్రావునగర్ ఉన్నతపాఠశాల మెరుగైన ఫలితాలు సాధించిందని,అందువలన తమ కార్యక్రమాలను మరింత ఉన్నతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు తీసిపోకుండా చదువులో తమబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించడం ద్వారా తమ కర్తవ్యం ముగిసిపోయిందని అనుకోకుండా ప్రత్యేకంగా తమ ఇళ్లనుసందర్శించి విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ చూపిస్తూ వారికి విద్యలో మెలకువలు నేర్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ సిబ్బ ందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ టీచర్ జ్యోతి శ్రీనివాసులు,సహ ఉపాధ్యాయులు వెంగలరావు,భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఒకే ఒక్కడు అనిల్ అన్న- ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని 8,10వ డివిజన్లకు సంబంధించి సీఆర్పీ డొంక ప్రాంతానికి చెందిన 124 మంది లబ్దిదారులకు నగర నియోజకవర్గ ఇన్ఛార్జి ఎండీ ఖలీల్ అహ్మద్ ఇంటింటికి వెళ్లి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అనిల్కుమార్ ఇచ్చిన మాట ప్రకారం కాలువ గట్లపై నివసిస్తున్న కుటుంబాలకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఒకే ఒక్క నాయకుడు అనిల్కుమార్ అని తెలియజేస్తున్నానన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మొగళ్ళపల్లి కామాక్షిదేవి, వైఎస్సార్సీపీ నాయకులు దొంతాల రఘు, కిన్నెర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరికలు




**వెంకటాచలం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వెంకటాచలం మండల పరిధిలోని కసుమూరు గ్రామానికి చెందిన యువత అధిక సంఖ్యలో టీడీపీ పార్టీలో సోమిరెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి సోమిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2024లో టీడీపీ పార్టీ గెలుపు ఖాయమని వైసీపీ అరాచకాలు చూసి అధిక సంఖ్యలో పార్టీలో చేరేందుకు యువత ముందుకు రావడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీలో చేరేను వారికి గుర్తింపు ఉంటుందని, కష్టపడి పార్టీ బలోపేతం కృషి చేసి రానున్న ఎన్నికల్లో పార్గీ గెలుపుకు అందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, లగాసాని వెంకయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ దుర్మార్గపు పాలనకు చరమగీతం

**ముత్తుకూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** వైసీపీ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకు రెండు నెలలు టైమ్ ఉందన్నారు.బ్రహ్మదేవం పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.సోమిరెడ్డికి కొత్తపల్లి రమేష్శర్మ,మైనార్టీ నాయకుడు ఆలిముత్తు,నన్నం దీనయ్య,విష్ణువర్ధన్రామ,పల్లాల రవి, ఘనస్వాగతం పలికారు.గిరిజన కాలనీలో ఆలిముత్తు ఆధ్వర్యంలో 12కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలోప్రజలు విసిగి పోయారని,ఈ రెండు నెలలు కష్టపడితే అధికారంలోకి రావడం తథ్యమన్నారు.ఆంధ్రరాష్ట్రాన్ని రాజధానిలేని రాష్ట్రంగా మార్చిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు.మంత్రిపై గాటుగా విమర్శల వర్షం కురిపించారు.అధికారంలోకి రాగానే ఏ ఒక్కరిని వదిలిపెట్టేదిలేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు సురేంద్ర,జనసేన నాయకులు సురేష్,మునిరెడ్డి, మల్లికార్జునయాదవ్, పల్లెకొండ సీనయ్య,అక్కయ్యగారి ఏడుకొండలు,సుబ్బరాయుడు,సతీష్,రవి,బుల్లయ్య,లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు మంది లబ్దిదారులకు 14 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి నివాసంలో శుక్రవారం ఆరు మంది లబ్దిదారులకు 14 లక్షల రూపాయల సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకుని జగనన్న పరిపాలన సాగిస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకుని తాను పనిచేస్తున్నానని ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, వైసిపి నేతలు షేక్ చెన్నయ్య, పరుసు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కొలేకే నాపై అసత్య ఆరోపణలు



**ముత్తుకూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** రాజకీయంగా ఎదుర్కొలేక నాపై అసత్య ఆపోణలు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి చేస్తున్నారని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి అన్నారు.శుక్రవారం ఆదాని కృష్ణపట్నం పోర్టులోకి వచ్చిన కంటైనర్ వెజల్ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.అనంతరం 0పాయింట్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ 4వేల కంటైనర్టర్మినల్తో కంటైనర్ టర్మినల్ రావడం జరిగిందని ఆయన అన్నారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి హయాంలోనే కృష్ణపట్నం పోర్టు ప్రారంభించడం జరిగిందని,పోర్టు ఆధారంగా అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు.చంద్రమోహన్రెడ్డి రాజకీయ దురుద్దేశంతో మాపై బురద చల్లేందుకు అఖిలపక్షాన్ని తీసుకుని ఆదాని పోర్టులో నానాజాగిరి చేశారన్నారు.పోర్టు టర్మినల్ ఎక్కడికి తరలిపోదని యాజమాన్యం చెప్పినా కూడా అక్కడ ఉద్యోగులను రెచ్చ గొడుతు న్నారన్నారు. కృష్ణపట్నం పోర్టు తల్లిలాంటిదని, దానిని ఎలా మూసివేస్తారు అనే విషయం కూడా ఈయనకు పట్టదా ఎద్దేవా చేశారు.కొద్దిరోజుల నుండి రాజకీయ దురుద్దేశంతో ఉద్యోగులను రెచ్చగొట్టి అఖిలపక్షాన్ని మూకుమడిగా చేసి హైడ్రామాలు చేస్తున్నారన్నారు.కంటైనర్ టర్మినల్ అసత్య ప్రచారమని,ఏమైనా సమస్య ఉంటే వచ్చి దాన్ని పరిష్కరించేందుకు మీ వంతు సహాయసహకారాలు కోరాలే తప్ప ఇలా మాట్లాడటం సమంజసం కాదన్నారు.నాపై ఎన్నో చార్జ్షీట్లు వేయడం జరిగిందని.సిబిఐ కూడా గ్లీన్షిట్ ఇచ్చిందన్నారు.జిల్లాపరిషత్ చైర్మన్గా ఉన్నప్పుడు కూడా ప్రజల సమస్యలపై పోరాడానే తప్ప సోమిరెడ్డిలా దాచుకోవడం,దోచుకోవడం తెలియదన్నారు.నియోజకవర్గంఓల ఎక్కడికి వెళ్లినా అభివృద్ధి కనిపిస్తుందన్నారు.ఈయనకు సర్వేపల్లిలో సీటు గ్యారంటీ లేదు,బాబుకు భవిష్యత్తు లేదన్నారు.కంటైనర్ టర్మినల్కు సంబంధించి ఉద్యోగస్తులెవ్వరూ బాధపడాల్సిన అవసరం లేదని,కంటైనర్ టర్మినల్ పనులు యధావిధిగా సాగుతాయని గంటాపథంగా చెప్పారు.ప్రజల ఆశీస్సులతో మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని,మీ అశీస్సులు మాపై మెండుగా ఉండాలని,నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుగా నేనుంటానని,మీ ఆధరణా,అభిమానాన్ని నేనుమర్చిపోనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్,ఎంపీపీ గండవరం సుగుణ,మండల ఉపాధ్యక్షుడు పోలిరెడ్డి చిన్నపురెడ్డి, కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, నాయకులు మారు సుధాకర్రెడ్డి,గండవరం సూరి,నారాయణ,అగ్ని తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చిన ఘనత జగనన్నదే

**చేజర్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా బాద్యతలు స్వీకరించనప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామిలన్ని 99 శాతం నెరవేర్చారని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో విజయిభవ యాత్ర నిర్వహించారు. యాత్రకు ప్రజాప్రతినిధులు,నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి మ్యానిపెస్టలో చెప్పిన ప్రతి హామిని నిలబెట్టుకున్న ఏకైక ముఖ్య మంత్రి జగనన్న అని తెలిపారు. సంక్షేమం అభివృద్ధితోపాటు రాష్ట్రంలో జనరంజకపాలన నిర్వహిస్తున్నారని అన్నారు.అలాగే ఆదూరుపల్లిలో 8 లక్షలతో నిర్మించిన సైడు కాలువలను ఎంఎల్ఎ ప్రారంభించారు. అలాగే నూతనంగా నిర్మించిన సచివాలయం,రైతు భరోసాకేంద్రం,విలేజి హెల్త్ కేంద్రంను ప్రారంభించారు.వైఎస్ఆర్ జలకళ పదకం ద్వారా బోర్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోక అవకాశం ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్ధసారది, ఎంపిపి తూమాటి విజయ్బాస్కర్రెడ్డి,సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీరరాఘ వరెడ్డి,మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులనాయుడు,వైఎస్ఆర్ పార్టీ సీనియర్నాయకులు కొమ్మి సిద్దుల నాయుడు, పూనూరు గంగాధర్రెడ్డి, శేఖర్రెడ్డి తదితరనాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

## టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డిని గజమాలతో సత్కరించిన నేతలు



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని ఆయన నివాసంలో 20వ వార్డు అధ్యక్షులు చెన్నంశెట్టి పెంచలయ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి గజమాలలతో, దుశ్శాలువాలతో, పూలమాలలు, బొకెలతో ఘనంగా సత్కరించారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని, కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు కావేటి శివకుమార్, 24వ వార్డు ఇన్చార్జ్ చినకోటయ్య, బిసి సెల్ పట్టణ ఉపాధ్యక్షులు పసుపులేటి చంద్రశేఖర్, టిడిపి నేతలు ఎర్రంశెట్టి గోపాల్, బోగిశెట్టి హజరత్, వాయుగండ్ల వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు.

## ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమ బాట



**కావలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ఉద్యోగుల పిఆర్సీ, తదితర డిమాండ్లు వెంటనే నెరవేర్చకపోతే ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని జెఎసి కావలి చైర్మన్ శివకుమార్ హెచ్చరికలు చేశారు. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో మూడో రోజైన శుక్రవారం నిరసన నినాదాలు చేశారు. నల్లబ్యాడ్జిలు ధరించి ప్రభుత్వ చర్యలు నిరసించారు. వైసిపి పాలనలో ఉద్యోగులు విసిగిపోతున్నారన్నారు. దీంతో ఉద్యమ కార్యాచరణకు దిగడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, దీక్షతులు, ఎస్.శ్రీధర్బాబు, బ్రహ్మయ్య, షాహుల్ హమీద్, మెర్సీ,సుప్రియ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అల్లూరులో గ్రామీణ భారత్ బంద్

**అల్లూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అల్లూరులో వామపక్షాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ను శుక్రవారం నిర్వహించారు. సిపియం నాయకులు, కార్మిక సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మెలో ప్రధాన డిమాండ్లు నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, అన్ని పంటలకు స్వామినాధన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధర నిర్ణయించి ధరలు అమలయ్యేలా పార్లమెంటులో చట్టం చేయాలని కోరారు. రైతు రుణాలు రద్దు చేయాలన్నారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2022 విద్యుత్ బిల్లులు ఉపసంహరించుకోవాలని,వ్యవసాయ మోటార్లకు, గృహాలకు స్మార్ట్ విద్యుత్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని, ఆహార భద్రత చట్టం అమలు చేయాలన్నారు. సాగు చేస్తున్న వాస్తవ కౌలు రైతులకు నష్టపరిహారం, బీమా సౌకర్యం, రుణ సౌకర్యం కల్పించాలన్నారు. భూహక్కుల చట్టం 27/23ను ఉపసంహరించుకోవాలని, చుక్కల భూములకు పేదలు సాగుచేసుకుంటున్న అన్ని రకాల ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రైతాంగం ఢిల్లీలో చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన కార్మిక నాయకులకు, వామపక్ష నాయకులకు, ఆశా వర్కర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు పాటి భాస్కర్, ఎస్.కె.రషీద్, ఆటో యూనియన్ నాయకుడు ఏడుకొండలు పాల్గొన్నారు.

## మౌలిక వసతులపై ప్రత్యేకదృష్టి..బొల్లినేని వెంకట రామారావు.



**కలిగిరి, పిబ్రవరి16, ప్రభాతవార్త;**పల్లెల్లో మౌలిక వసతులులేక అధ్వాన్నంగా ఉన్నాయని తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక వసతులుకల్పించేందుకే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలుగుదేశం పార్టీ ఉదయగిరి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారవు తెలిపారు.ప్రజాదీవెన యాత్ర రెండవ రోజుశుక్రవారం మండలకేంద్రమైన కలిగిరిలో పర్యటించారు.ఈ సందర్భంగా వెళ్లిన ప్రతిగడపలో బొల్లినేనికిమహిళలు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ మండలకేంద్రమైన కలిగిరిలోనే మౌలిక వసతులు అధ్వాన్నంగా తయారైనాయన్నారు. డ్రైనేజీవ్యవస్త అస్త వ్యస్తంగా ఉందని, ఇంటర్నల్ రోడ్లుకూడా బజారుల్లో లేవన్నారు.దాము అధికారంలో వచ్చిన వెంటనే ప్రతి బజారుకూ సిమెంట్రోడ్డుతోపాటు డ్రైనేజీ వ్యవస్తను మెరుగు పరుస్తామన్నారు.సాగు,తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.దతంలోకంటే బిన్నంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఉదయగిరిని పర్యాట కేంద్రంగా తీర్చి దిద్దుతామన్నారు.వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ఒక్క అవకాశం ఇస్తే జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినావైకాపాను సాగనంపేందుకు ప్రజలుశిద్ధంగా ఉన్నారన్నారు.జనసేన,తెలుగుదేశంపార్టీని గెలిపించు కునేందుకు ప్రజలు శిద్ధంగా ఉన్నారని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేవరకూ ప్రజలు నిద్రపోరన్నారు .ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి,రైతు నరేంద్ర, కాకు మహేష్,మెట్టుకూరి రామిరెడ్డి,పార్లముంటుకార్యనిర్వాహక కార్యదర్సి పి.వి. సుబ్బారావు,నిశ్శంకర సురేష్, అంకిరెడ్డి, కొండపల్లి వెంకట్రావు,బండారు మల్లికార్జున, జనసేన నాయకులు నీలిఓబయ్య, కొండపల్లి క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగం దివాళాతీసే విదంగ మోడీ విధానాలు




**జలదంకి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:** వ్యవసాయం నుంచి రైతులను బయటకు నెట్టివేసి దాన్ని కార్పోరేట్లకు దారాదత్తం చేసేందుకు,కార్మికుల,ఉద్యోగుల శ్రమను ఆసంస్థలకు కారుచౌకగ కట్టబెట్టే విదంగ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ చట్టాలను చేస్తుందని వ్యవసాయ కార్మికసంఘ జిల్లా నేతటి మాల్యాద్రి దుయ్యబట్టారు.సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక సంఘాల ఐక్యవేదికి ఆద్వర్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన జలదంకిలోనిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈసందర్బంగ స్తానిక ఆర్.టి.సి బస్టాండ్ ఆవరణనుంచి కెయు రోడ్ మీదుగ గ్రామ ప్రధాన వీదులలో తిరిగారు ఎర్రజెండాలు చేబూని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.ఈసందర్బంగ మాల్యాద్రి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఒక తీరుగ తీరా పాలనా పగ్గాలు చేపట్టిన అనంతరం మరోలాగ వ్యవహరిస్తు న్నాయని విమర్శించారు.రైతులు,కార్మికులకు ఇబ్బందులు సృష్టించే చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా కంటక పాలన సాగిస్తున్నారన్నారు.స్వామినాథన్ కమీషన్ సిఫారసులను ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు.అలాగేరాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కేంద్ర తొత్తుగమారి ఎల్లప్పుడు ప్రధాని నరేంద్రమోడి జపం చేయడమే పనిగపెట్టుకొని ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తు కాలం వెల్లబుచ్చుతుందని పెదవి విరిచారు.ఇది ఇలాగే కొనసాగితే ప్రజలే బుద్ధి చెబుతారని జోష్యం చెప్పారు.ఈనిరసన కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా నేత డమ్ము దర్గాబాబు,సి.పి.ఎం నేతలు రావి మాల్యాద్రి,అంతోనిబాబు,కాంగ్రేస్ సీనియర్ నేత వేలమూరి శివశేఖర్రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో ఘనంగ రధ సప్తమి వేడుకలు



**జలదంకి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**మండల కేంద్రమైన జలదంకిలో రధసప్తమి వేడుకలు శుక్రవారం ఘనంగ నిర్వహించారు.స్తానిక చెన్నకేశవఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.ఉదయంనుంచే భక్తులు అదిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ పూజారితిరువెంగళా చార్యులు ఈవేడుకల విశిష్టతను గూర్చి వివరించారు.స్వామి వారిని ప్రత్యేకంగ అలంకరించి గోవిందనామ స్మరణలమద్య ఆలయం చుట్టు ఏడుమార్లు ఊరేగించారు.ప్రసాదాలు అందజేశారు.సకల జగత్తుకు వెలుగునిచ్చే ప్రత్యేక దైవం సూర్య భగవానుడి జన్మదినాన్ని గూర్చిసోదాహరణంగ తెలియజేశారు.ఈరోజున చేపట్టాల్సిన పూజా ఆచారాలు తెలియజేశారు.ఈఆద్యాత్మిక కార్యక్రమంలో మహిళా భక్తులతోపాటుచుట్టుప్రక్కల గ్రామాల వారు పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ నర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## చదువుల తల్లీ కరుణించుమాత



**జలదంకి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**చదువుల తల్లి సరస్వతిమాత కృపా,కరుణ కటాక్షాలను కాక్షిస్తు విద్యార్థినీ,విద్యార్థులు వేడుకున్నారు.జలదంకిజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం సరస్వతి పూజ నిర్వహించారు.పాఠశాల ఆవరనలో వున్న అమ్మవారి విగ్రహాన్ని సుందరంగ అలంకరించి ఆమాత స్లోకాలతో పూజను ప్రారంభించారు.అనంతరం తీర్ధప్రసాదాలను స్వీకరించారు.ఈసందర్బంగ విద్యార్ధినీ విద్యార్ధులను పాఠశాలప్రధానోపాద్యాయుడు కొండారెడ్డి ఇతర ఉపాద్యాయులు దీవించారు.పదవతరగతి విద్యార్ధిని ,విద్యార్ధలకు విషెస్ తెలియజేశారు.అందరు పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.మంచి రిజల్ట్తో పాఠవాలకు మంచిపేరు తేవాలని దీవించారు.ప్రతి విద్యార్ధి భవిషత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి తద్వార తల్లి దండ్రుల కన్న కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు.ఈపూజా కార్యక్రమాన్ని పురస్కరించుకొని పిల్లలుఆలపించిన భక్తిగీతాలు,నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగ విశ్రాంత ఉపాద్యాయుడు గౌస్భాష పదవతరగతి వారికి ఫైల్స్ అందజేసి విజయీభవ అని దీవించారు.

## సీపీఎం ఆధ్వర్యంలో భారత్ బంద్



**మనుబోలు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మనుబోలులో శుక్రవారం ఉదయం జాతీయ గ్రామీణ భారత్ బంద్‌ను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ బొమ్మ వద్ద నిరసన ప్రదర్శన చేశారు. దేశ వ్యాప్తంగా శుక్రవారం జాతీయ గ్రామీణ భారత్‌బంద్ నిర్వహించిన సంగతి తెలిసిందే. రవాణా సమస్యలపైన లారీలు రవాణా, ఆటోలు సమస్యలపై సీపీఎం పార్టీ వైఎస్సార్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. సీపీఎం పార్టీ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, సీపీఎం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తలారి దేవదానం, చెముడుగుంట ఆదిశేషయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కటికాల వెంకటేశ్వర్లు తూర్పాలుపట్టారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంను కూడా విమర్శించారు. అనంతరం వైఎస్సార్ బొమ్మ వద్ద నుండి ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. భారత జాతీయ గ్రామీణ బంద్ సందర్భంగా కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు.

## పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి



**కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** : కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఈ. హుస్సేనమ్మ హుటాహుటిన సిబ్బందితో గ్రామంలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి ఎక్కడా కూడా నీరు నిల్వకుండా ప్రజలు సహకరించాలని, చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎవరికైనా అనారోగ్య పరీక్షలు ఏర్పడితే వెంటనే తగు వైద్య చికిత్స అందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో వి. నాగార్జున, ఎస్‌యూవోలు సుధాకర్‌రెడ్డి, జయరామ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు



**కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కోవూరులోని బజార్ సెంటర్‌లో దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు మద్దతుగా ప్రజా సంఘాలు శుక్రవారం రాస్తారోకో చేసి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు శేషయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అమలు జరపడంలో పోటీలు పడుతున్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ఈ ముఖ్యమంత్రి తమ ప్రచార ఆర్భాటాలకు వాడుకుంటూ ఈ ఐదేళ్ల కాలంలో ఒక్క ప్రమాద బీమా కూడా కార్మికులకు అందజేయలేదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మన రాష్ట్రానికి చేసి ద్రోహాన్ని మరిచి రైతు వ్యతిరేక చట్టాలైన మోటార్లకు మీటర్లు పెట్టడం, కార్మికులపై లేబర్ కేసులు అమలు చేయడం, రవాణా రంగంలో కార్మికులపై క్రిమినల్ చట్టాన్ని తీసుకురావడం, ప్రజా సమస్యలపై మాట్లాడే వారిని అర్ధరాత్రులు అరెస్టు చేయడం చూస్తుంటే ప్రధాన మంత్రి మోడీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కటై అమలు చేయడంలో పోటీ పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సుబ్బారావు, ఎస్‌కే బాబు, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, శ్రీనివాసరావు, విజయమ్మ, ఖాజావలి, తదితరులు ఉన్నారు.

## ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాల



**కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** : వ్యవసాయ సాగు చేసే రైతులు ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు చేసుకోవడం వలన రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు ప్రాంతాల్లో శుక్రవారం ఆమె రైతులతో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. విచక్షణా రహితంగా ఎరువులు వాడడం వలన తెగుళ్ల ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సిఫార్సు చేసిన మోతాదులోనే రైతులు ఎరువులు వాడుకోవాలన్నారు. ప్రస్తుతం అన్ని ఆర్‌బీకేల్లో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, ఈ విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొందరు రైతులు విచక్షణా రహితంగా క్రిమి సంహారక మందులు వాడడం వలన పంటకు మిత్ర పురుగులు అయిన సాలిపురుగులు నశించిపోతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని క్రిమి సంహారక మందులను తగు మోతాదులో వాడుకోవాలని సూచించారు. వ్యవసాయం సాగు చేసే రైతులు అనుకోని పరిస్థితుల వలన పంట దెబ్బతింటే ఈ క్రాప్ నమోదు చేసుకుంటేనే వారికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు వ్యవసాయ సహాయకులకు సహకరించాలన్నారు రైతులు తమకు కావాల్సిన పురుగుమందులు, తెగుళ్ల మందులను ఆర్‌బీకేలలో తెలియజేసి పైకాన్ని జమ చేసిన 48 గంటలలోగా అవి సరఫరా అవుతాయన్నారు.. ఈ పరిశీలనలో ఆమె వెంట మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు చైతన్య, రాజశేఖర్, రైతులు ఉన్నారు.

## సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్



**దుత్తలూరు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** దుత్తలూరు బస్టాండ్ సెంటర్‌లో భారత్‌బంద్ సిఐటియు దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రశాతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుజ్జుల మల్లికార్జున మాట్లాడుతూ, నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల పైన విపరీతమైన పనిభారం పెరిగే విధంగా చట్టాలు చేస్తూ కార్మికులను కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే కార్మిక చట్టాన్ని రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు. రైతులకు సంబంధించి కనీస మద్దతు ధర చట్టం తీసుకునిరావాలని ఆహార పదార్థాలపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం మండల నాయకులు నెలటూరి సింహాద్రి, సింగవరపు విజయ్‌రెడ్డి, గురునాథ్ పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ కార్యలయానికి భవనాన్ని పరిశీలిస్తున్న మేడా



**రాపూరు, ఫిబ్రవరి16 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు వైయస్ఆర్‌సిపి పార్టీ కార్యలయం ఏర్పాటు చేసేందుకు అనువైన భవనాన్ని వైయస్ఆర్‌సిపి నాయకుడు, వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మేనమామమేడా సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండల పార్టీ నాయకులతో కలసిఆర్టీసి బస్టాండ్‌కు సమీపంలోని బాలాజీ కళ్యాణమండపాన్ని(పిచ్చిరెడ్డి కళ్యాణమండపంను) పరిశీలించారు. ఈ భవనంలోకార్యలయం ఏర్పాటు చేస్తే పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో వుంటుందని పలువురు నాయకులు వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి నాయకుడు కృషి చేయాలని మేడా సునీల్ కుమార్ రెడ్డి కోరారు. అదేవిదంగా వెంకటగిరి నియోజకవర్గంలోవైయస్‌సిపి ఎమ్మేల్యేగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని అత్యదిక మేజారిటితో గెలిపించాలని ఆయన నాయకులకుసూచించారు. ఈయన వెంట మండల జెసిఎస్ కన్వినర దందోలు నారాయణ రెడ్డి, వైస్ యంపీపీ పోలంరెడ్డిపెంచల రెడ్డి, నాయకులు ఏటూరు మురళీమోహన్ రెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా వైసిపి మైనారిటీకార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా, విశ్రాంత ఉపాధ్యాయుడు వరదబండి సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి, సచివాలయం కన్వినర్ దమ్మాయి రమణయ్య, కోకిలా బాబు, తదితరులున్నారు.

## గిరిజన ఉత్పత్తులను జిసిసికి విక్రయించి జివనోపాధి పెంపోందించుకోవాలి



**రాపూరు, ఫిబ్రవరి16 ప్రభాతవార్త** గిరిజనలు వారు అడవులనుండి సేకరించే అటవీ ఉత్పత్తులను వారే జిసిసికి విక్రయించి వారి జివనోధిని పెంపోందించుకోవాలని జిల్లా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిణి మందారాణి కోరారు. శుక్రవారం రాపూరు మండల వైఎస్ఆర్‌క్రాంతి పథకం కార్యలయంలో ఆమె గిరిజన పోదుపు సంఘాల మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ రాపూరు మండలంలో సుమారు 26 వేల ఎకరాల అటవీ ప్రాంతం వుందన్నారు. వీటిని నమ్ముకోని మండలంలో సుమారు 16 గ్రామాలలోని గిరిజనులు అటవీ ఉత్పత్తులను సేకరించి విక్రయిస్తుటరన్నారు. అయితేవీరు స్వతంగా అటవీ ఉత్పత్తులు విక్రయించుకునేందుకు కావలసిన సౌకర్యాలను ఐటిడిఎ ద్వారా కల్పిస్తున్నట్లుతెలిపారు. గతంలో ఇందుకు సంబందించి గిరిజన సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలోని మహిళలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పాటు మరో మారు వారికి శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపియం మాధవి, జిసిసి మేనేజర్‌లు, డైరెక్టర్‌లు భూపతి జయరామయ్య, తదితరులున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోండి

**రాపూరు, ఫిబ్రవరి16 ప్రభాతవార్త** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నెల్లూరు కృష్ణ చైతన్య సంస్థల అధినేతపర్వతరెడ్డి రాణా ప్రమోధ్ రెడ్డి, నేతాజి విద్యాలయం అధినేత సుబ్బారెడ్డిలు కోరారు. శుక్రవారం రాపూరులో జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధులుగా హాజరైన రాణా ప్రమోద్ రెడ్డి, సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివిమంచి పలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. మారుమూల ప్రాంతమైన రాపూరులో ఉన్నత అశయంతో పాఠశాల నెలకోలిపి మంచి విద్యను అందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ మునీంద్రా రెడ్డి అభినందనీయుడన్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవానికి హాజరైన అతిదులకు మునీంద్రా రెడ్డి శాలువా కప్పి ఘన సత్కారం నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా పలువురు విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనపరిచిన వారికి పాఠశాల కరస్పాండెంట్ మునీంద్రా రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బారతీయ జనతా పార్టీ నాయకుడు, గిలకపాడు సర్పంచ్ కేతా అమర్‌నాద్ రెడ్డి, కేతా జనార్ధన్ రెడ్డి, మాధవా ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోదండ రామ్, సింహపురి విద్యాలయం కరస్పాండెంట్‌మహేష్ రెడ్డి, రాపూరులోని పలువురు ప్రముఖులు, పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనేరుని అభివృద్ధి చేసింది నారాయణే



**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త–వైద్యం** గతంలో రంగనాథస్వామి ఆలయంలో ఉన్న కోనేరుని అభివృద్ధి చేయించింది నారాయణేనని తెలుగుదేవం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి వివరించారు. శుక్రవారం నగరంలోని 39వ డివిజనులోని మూలాపేట శివాలయం తదితర ప్రాంతాల్లో రమాదేవి బాబుష్యూరిటీ–భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్ళి నారాయణని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి చేయాలన్నదే నారాయణ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజను అధ్యక్షుడు అన్నంగి ప్రసాద్, సుజనా, గోపిక, హర్ష, సమీఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పగలు త్రీఫేస్ విద్యుత్‌ని అందించాలి



**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త–వైద్యం** వ్యరిసాగు చేసుకునే విద్యుత్ కనెక్షన్లకు పగటిపూట త్రీఫేస్ కరంటుని 9గంటలపాటు అందించాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకర్గ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శుక్రవారం విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్‌కి వినతిపత్రాన్ని అందచేశాడు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా కేవలం 7గంటలు మాత్రమే విద్యుత్ అందిస్తున్నారని, అది కూడా సమయం, సందర్భం లేకుండా ఎప్పుడుపడితే అప్పుడు ఇస్తున్నారని ఆరోపించాడు. రూరల్ నియోజకవర్గంలో 13వేల ఎకరాలు వరిపంట సాగుచేస్తున్నారన్నాడు. ఆపంట పొట్టదశకు చేరుకుందన్నాడు. అది సకాలంలో దిగుబడి ఇవ్వాలంటే 9గంటలపాటు నిరంతరాయ విద్యుత్‌ను అందించాలని ఆయన అన్నాడు. 9గంటలపాటు విద్యుత్‌ను త్రీఫేస్ కరంటుని అందించేందుకు 4రోజులు వేచిచూస్తామని, లేనిపక్షంలో అన్ని రాజకీయపార్టీలతో కలిసి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో పముజుల ప్రదీప్, ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మలినేని వెంకయ్యనాయుడు, సారంగం గున్నయ్య, మలినేని వేణునాయుడు, వంటేరు విజయ్‌కుమార్, రాపూరు శేఖర్, వంటేరు రవికుమార్‌యాదవ్, దాసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై సిపియం నేతలు వినతి పత్రం



**బిట్రగుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** భారత్ బంద్‌లో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సిపియం, సిఐటియు నేతలు భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తహశీల్దార్ కార్యాలయ సీనియర్ సహాయకురాలు విజయ లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. భవన సంక్షేమ పథకాలు పునరుద్దరించాలని, భవన కార్మికులైన వృద్దులకు నెలకు 8 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని, ఆటో కార్మికుల సంక్షేమం ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేయాలని వారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపియం, సిఐటియు కార్యదర్శులు తుమ్మల వెంకయ్య, చల్లా నరహరి, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## శివాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



**బిట్రగుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామి పాళెం నందు గల శ్రీ విఘ్నేశ్వర, శ్రీ రామలింగేశ్వర దేవస్థాన ప్రహరీ గోడకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్ దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసే ఈ ప్రహరీ గోడ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ట్రస్ట్ తరపున డాక్టర్ ఆనంద సాగర్, విశ్వనాధరావుపేట సర్పంచ్ గందూరు మంజులలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గందూరు శ్రీనివాసులు, సాయి సేవకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వార్షికోత్సవ వేడుకలు



కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంసింహామూర్తి మాట్లాడుతూ ఇటువంటి వేడుకల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమని, ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా పదవ తరగతి విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

## కన్నుల పండుగగా గిరి ప్రదర్శన మహోత్సవం



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమిని పురష్కరించుకుని సూర్యప్రభ వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. గిరి ప్రదక్షిణ ఉత్సవం ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పుష్ప అలంకారం, పూజలు నిర్వహించారు. గిరి ప్రదక్షిణ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయ కర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు లేట్ కావలి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు వ్యవహారించగా పై పూజా కార్యక్రమాలలో ఆలయ ఛైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, ధర్మకర్తలి మండలి సభ్యులు, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## కలసికట్టుగా పనిచేద్దాం - జగనన్నను గెలిపిద్దాం



**వింజమూరు ,ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** వింజమూరు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రానున్న ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేసి ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత వైసిపి నేతలపై ఉందని జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని ఎస్‌వికన్వెన్షన్ హాల్లో వైసిపి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ,ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా మండలంలోని ప్రతి పంచాయతీ నుండి వచ్చిన నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అనంతరం మేకపాటి రాజమోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి లు మాట్లాడుతూ మండలంలో 2024 ఎన్నికల్లో వైసిపి కి 10వేలకు పైగా మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ళలో చేసిన ప్రతి అభివృద్ధిని, సంక్షేమాన్ని గ్రామాల్లో వివరిస్తూ గ్రామాభివృద్ధికి చేసిన పనులను వివరించారు. నేతలు చిన్న చిన్న మనస్పర్ధలు వీడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో వింజమూరు వైసిపి ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులలో వలసలు నిర్మూలించేందుకే షిపింగ్ హార్బర్ల నిర్మాణం



**బిట్రగుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** మత్స్యకారులు వారి జీవనోపాధి కోసం వలసలు పోకుండా వుండేందుకే వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో 11 షిపింగ్ హార్బర్లు నిర్మిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్‌ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ జువ్వలదిన్నెలో సుమారు 350 కోట్ల రూపాయలతో షిపింగ్ హార్బర్ నిర్మాణ పనులు ప్రారంభించినప్పటి నుండి ఏడాదిన్నర లోగా పూర్తయ్యాయన్నారు. ఈ హార్బర్ ప్రారంభిస్తే ఇక్కడ 1200 బోట్లు నిలిచేలా ఫ్లాట్‌ఫారాలు, కోల్డ్‌స్టోరేజ్‌లు అందుబాటులోకి రానున్నాయన్నారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 12 వేల మంది ఉపాధి కలుగుతుందన్నారు. గతంలో ఇటువంటి హార్బర్ నిర్మాణాలు లేకపోవడం వల్ల కరోనా సమయంలో ఇతర రాష్ట్రాలలో ఉపాధికి వెళ్లి మత్స్యకారులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఆనాటి కష్టాలను స్వయంగా చూసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మత్స్యకారుల జీవనోపాధికి వలసలు నివారణకు వీటిని ఏర్పాటు చేస్తున్నారన్నారు. జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నుండి ముంగమూరు ద్వారా జాతీయ రహదారి చేరుకోవాలంటే 5 కిలోమీటర్లు అందుబాటులో వుండేందుకు రోడ్డు నిర్మాణం కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పొట్టి శ్రీరాములు నివసించిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తే మత్స్యకారుల వ్యాపారాల వల్ల కోట్లాది రూపాయల టర్నోవర్‌తో పాటు పర్యాటక రంగం ద్వారా గణనీయమైన ఆదాయం లభిస్తుందన్నారు. మత్స్యకారులంతా రానున్న సార్వత్రిక ఎన్నికలలో వారికి అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా మరోసారి వైసిపికి అండగా నిలుస్తుండటం సంతోషంగా వుందన్నారు. ఆయన వెంట కావలి నియోజకవర్గ నేతలు, మత్స్యకార గ్రామ కాపులు పాల్గొన్నారు.

## సూర్య, చంద్రప్రభ వాహనాలపై ఊరేగిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడు

**బిట్రగుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడు సూర్య, చంద్రప్రభ వాహనాలపై ఊరేగుతూ భక్తులకు తన దర్శనభాగ్యాన్ని కలిగించారు. భక్తుల గోవిందనామ స్మరణతో రథసప్తమి వేడుకలు ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. సంప్రదాయబద్దంగా సూర్యుడు రథాన్ని ముగ్గుతో వేసి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా భద్రావతి సమేత భావనారుషి కళ్యాణం



**కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో శుక్రవారం శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి వారి కళ్యాణ వేడుకలు కడు కమనీయంగా ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యా ణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యు ద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్బంగా రుత్వికులు స్వామివారిక కళ్యాణ కార్యక్ర మం విశిష్టతను భక్తులకు విశదీకరించారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో గణపతి హోమం, గోపూజా కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా నిర్వ హించారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఎం. రామకృష్ణ, గీతాలక్ష్మి, ఎం. రవీంద్ర, రాజ్యలక్ష్మి, ఎం. సుమన్, అనితాలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో చుట్టుపక్కల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సరస్వతి పూజ



**కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాలలో శుక్రవారం మాగమాస సప్తమి పర్వదినం సందర్బంగా పదవ తరగతి విద్యార్థులు సరస్వతి విగ్రహానికి సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనం తరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామనా థమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు భారీ పారితోషకం అందజేయడం జరుగుతుందని విద్యార్థినుల హర్షధ్వా నాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

## మే లోపు ఆడిట్ పూర్తి చేయాలి



**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** మే 31వ తారీఖులోపు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్‌ని పూర్తిచేయాలని ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ వి ఎన్ బాబు ఆదేశించారు. శుక్రవారం నగరంలో ఉన్న విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల అసిస్టెంట్ అకౌంట్ అధికారులు, ఉపవిద్యుత్ రెవెన్యూ కార్యాలయాల జూనియర్ అకౌంట్ అధికారులతో విఎన్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించాడు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఏడాదిలో జరిగిన లావాదేవీలను సక్రమంగా పొందుపరచారా లేదా చెక్ చేసుకోవాలని ఆయన సూచించాడు. రెవెన్యూ బకాయిలను నూరుశాతం రాబట్టాలని, ప్రభుత్వ సర్వీసుల బకాయిలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన కల్పించాలన్నాడు. ఇకపై ఇంటర్నల్ ఆడిట్ కంప్యూటరైజ్డ్ చేయడం జరిగిందని, పేపర్ వర్క్ ఉండదని ఆయన తెలిపాడు. ప్రతి వినియోగదారుడు బిల్లు అందించిన 15రోజుల్లో బిల్లు చెల్లిస్తే సర్‌చార్జీలు పడవని బాబు పేర్కొన్నాడు. విద్యుత్‌భవన్‌లోని ట్రైనింగ్ సెంటర్ తనిఖీ చేశాడు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టెక్నికల్ శేషాద్రిబాలచంద్ర, ఎగ్జిక్యూటివ్ నెల్లూరు టౌన్ ఏ సోమశేఖర్‌రెడ్డి, అకౌంట్ ఆఫీసర్ విజిత, జిల్లాలోని అసిస్టెంట్, జూనియర్ అధికారులు పాల్గొన్నారు.

## సూర్యభగవానుడు అలంకారంలో శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో రథసప్తమి సందర్బంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి భక్తులకు సూర్యభగవానుడి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. పెద్దఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## పేదవాళ్లకి, ధనవంతులకి మధ్య పోటి జరగనుంది

### ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** పేదవాళ్లకి,ధనవంతులకి మధ్య పోటి జరగనుందని కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో సుమారు 4 కోట్ల 48 లక్షల రూపాయాలతో అభివృద్ధి పనులు ప్రారంబించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి ఆంజనేయస్వామి గుడి వరకు కోటి రూపాయాలు నిధులతో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి దానిని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. అలాగే వవ్వేరు నుండి బుచ్చిరెడ్డిపాళెం వరకు బిటి రోడ్డు గత ప్రభుత్వాల హయాంలో జరగకపోతే 38 లక్షల రూపాయాలతో రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని దానిని ప్రారంభించుకోవడం జరిగిందని చెప్పారు. బుధవారం అభివృద్ది కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతు కొంతమంది కావాలని సెల్ఫ్‌లు అంటు పోటోలు తీసి లేని పోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామాలలోకి వచ్చి చూస్తే సచివాలయాలు, ఆర్‌బికె భవనాలు,విలేజి హెల్త్ క్లీనిక్‌లు, ఇవ్వన్ని జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ది అని ఆయన చెప్పారు. మాజగన్‌మోహన్‌రెడ్డికి మోసం చేయడం తెలియదని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడులాగా మోసగాడు కాదని అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఒక్కొక్క ఇంటికి వెళ్లితే అక్కడ ప్రజలు మాకు అంతొచ్చాయి,ఇంతచ్చోయి అని చెబుతుంటే మాకు జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో బటన్ నొక్కి వేసేశాడని అన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా ఏమి చెయ్యలేరని మరోసారి 2024లో మరోసారి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమం త్రి కావడం తద్యమని అన్నారు. లోకేష్ ఆరోణలు చేసిన వ్యక్తిని తెలుగుదేశం నాయకులు కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు .దీనికి తెలుగుదేశం నాయకులు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం పార్టీలో చేరిన వారిని ఒకటిన్నర సంవత్సరం క్రితమే వారిని పక్కన బెట్టడం జరిగిందని వైసిపికి వాళ్లకు ఎటుంటి సంబంధం లేదని చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం పంచేడు గ్రామానికి చెందిన తుమ్మల ప్రసాద్‌రెడ్డిని జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు అభివృద్దికి నిర్వచనం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని ఆమె తెలిపారు. ఏ ఎమ్మెల్యే తేలేని విధంగా ఇతర రాష్ట్రాల ఎంపిల వద్ద నుండి కూడా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తున్నారని ఆమె తెలిపారు. కొంతమంది కావాలని నగరపాలక పంచాయితీలో అభివృద్ది జరగలేదని విమర్శలు చేస్తున్నారని అంటున్నారు. ప్రతి వార్డు తిరికి జరిగిన అబివృద్ది పరిశీలించాలని ఆమె సూచించారు, మాకౌన్సిలర్లు నిత్యం వార్డులలో తిరిగి అభివృద్ది అంటే ఏమిటో నిరూపించారని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో నియోజవకర్గం యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి , సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు , నగర చైర్‌పర్సన్ మోర్ల మురళీ సుప్రజ, మోర్ల మురళీ, కమీషనర్ రమణబాబు, మెప్మా సిఇఒ నర్మద, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి, మండలాద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, షేక్ , షకిలా బేగం,షేక్ షాహుల్,కంఠా అనంతమ్మ, యరటపల్లి శివకుమార్‌రెడ్డి,పఠాన్ నస్రీన్, రహమత్‌భాషా,బెళ్ళం మల్లారెడ్డి,రాచూరు సత్యనారాయణ, చీర్ల ప్రసాద్‌యాదవ్, యానాదిరెడ్డి, నాగరాజు, శ్రీదేవి, బిట్రగుంట ప్రమీలమ్మ, పట్రిబాబు, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి,పుట్టా లక్ష్మీకాంతమ్మ,మోర్ల జయంతి,మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక, విల్సన్, ఎపిఎం లలితారెడ్డి, కాంట్రాక్టర్ శేషయ్య, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, మైనార్టీనాయకులు షేక్ .అల్లాబక్ష, కోదూరు మదుసూదన్‌రెడ్డి,చింతం చలపతి ,కావలి వెంకటేశ్వర్లు, డాక్టర్ అల్లాబక్షు,షేక్ రసూల్, రేబాల నాయకులు లఘుంతోటి మస్తానయ్య, పెనుబల్లి సర్పంచ్ ఒడా పెంచలయ్య,వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణని ఢీకొట్టే వ్యక్తి వైసీపీలో లేడు



నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం రానున్న ఎన్నికల్లో మాజీమంత్రి పొంగూరు నారాయణని డీకొట్టే మగాడే వైసీపీలో లేడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నాడు. శుక్రవారం నగరంలోని 49వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నాడు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నారాయణని గెలిపిస్తే నగరంలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి స్థానికులకు వివరించాడు. నారాయణ గెలుపుని ఎవరూ అడ్డుకోలేడన్నాడు. నారాయణపై పోటీచేస్తే ఓడిపోతాననే భయంతో అనిల్‌కుమార్‌యాదవ్ నర్సారావుపేట పారిపోయాడన్నాడు. అనిల్‌ని గెలిపించినందుకు ప్రజలు నేడు ఎంతో బాధపడుతున్నారని తెలియచేశాడు. ఈ కార్యక్రమంలో కప్పిర శ్రీనివాసులు, ఖాదర్‌బాష, కరీముల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారికాదేవి అలంకారంలో అమ్మవారు



వింజమూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త : వింజమూరు ప్రసన్నారెడ్డి నగర్‌లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకొని రాజ శ్యామలాదేవి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు సారికాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.రథసప్తమిని పురస్కరించుకొని ఆలయంలోని నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. సారికా శ్యామల అనగా లలితాత్రిపురసుందరీదేవికి ముఖ్యమన్నారు. సారిక జ్ఞానం, వాక్‌దేవతను సూచిస్తుందన్నారు. ఆమెను పూజించడం వలన అన్ని విద్యలు, శాస్త్రనైపుణ్యాన్ని ప్రసాదిస్తుందన్నారు. విజ్ఞానం , కళల భాండాగారం గా అమ్మవారు ప్రశంసించబడుతుందన్నారు. 64 కళల రూపాలకు కారణం ఆమె స్వరూపమేనన్నారు. సారికాంబిక చాలా సహజమైన , సులభమైన మార్గంలో సర్వవిజ్ఞ జ్ఞానాన్ని ఇస్తుందని , చిలుక, తామర, వరి , పాషా , అంకుశ, కలశ సారిక పక్షిని పట్టుకొని అమ్మవారు వీణను వాయిస్తుందన్నారు. సారికా శ్యామలాదేవి నమోనమః అని ప్రార్థించడంతో జ్ఞానాన్ని ప్రసాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయి స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## బృందావనంలో ఏడు వాహనాలపై దర్శనమిచ్చిన వెంకటేశ్వరుడు



**కావలి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏడు వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండ బిట్రగుంట పాలక మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు సూర్యప్రభ వాహనం, చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనం, కల్పవృక్ష వాహనం,సర్వభూపాల వాహనం, చంద్రప్రభ వాహనాలపై వెంకటేశ్వరస్వామి ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చారు. మేళతాళాల మధ్య వెంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రికి ఉపహారాన్ని అందజేశారు.

## జీజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు

**నెల్లూరు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త-వైద్యం** స్థానిక దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వపెద్దాసుపత్రిలో కొన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. న్యూరాలజీ (నరాలు) విభాగంలో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, న్యూరో సర్జరీ విభాగంలో (శస్త్రచికిత్స) ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, యూరాలజీ విభాగం (మూత్ర సంబంధిత)లో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, సర్జికల్ అంకాలజీ విభాగంలో (క్యాన్సర్)లో ఒక స్పెషలిస్టు వైద్యుడు సేవలను అందిస్తున్నారని తెలిపాడు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్యసేవలు అందిస్తారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఈ ఉచిత వైద్యాన్ని వినియోగిం చు కోవాలని ఆయన కోరారు.




## ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీకి బిబిఎస్ ప్లాటినమ్ బెంచ్‌మార్కింగ్ అవార్డు

**ముత్తుకూరు, ఫి బ్రవరి16, ప్రభాతవార్త** ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారు అయిన ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ భద్రత పట్ల నిబద్ధత విషయంలో మరోసారి విశిష్ట గుర్తింపి పొందింది.ఫోరమ్ ఆఫ్ బిహేవియర్ సేఫ్టీ నుండి ప్రతిష్టాత్మకమైన ప్లాటినం బెంచ్‌మార్కింగ్ అవార్డును అందుకొంది.కార్పొరేట్స్ విభాగంలో వృత్తిపరమైన భద్రత,ఆరోగ్యంలో శ్రేష్ఠత, బిహేవియర్ బేస్ట్ సేఫ్టీ కార్యక్రమాల అమలు ద్వారా జీరో హోమ్ ఇంటర్ డిపెండెంట్ సేఫ్టీ కల్చర్(హానిరహిత పరస్పర ఆధారిత భద్రతా సంస్కృతి) ని పెంపొందించడంలో ఎస్.ఈ.ఐ.ఎల్ తన అంకితభవాన్ని ప్రదర్శిస్తూ, ఈ గౌరవాన్ని పొందడం వరుసగా ఇది 5వ సంవత్సరం కావడం విశేషం.ఇటీవల ఐఐఎమ్ ముంబైలో జరిగిన 8వ జాతీయ సదస్సులో ఈ అవార్డును ప్రధానం చేశారు.అందరికీ సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడంలో సంస్థ బృందం చేసిన పనితీరుగులేనిదని ప్రయత్నాలకుప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా కంపెనీ సీఈఓ రాఘవ్‌త్రివేది మాట్లాడుతూ ఈ అవార్డును గెలుచుక్నుందున హెచ్‌ఎస్‌బి బృందాన్ని అభినందించారు.భద్రత ప్రధానమైనదని.,మా ఉద్యోగుల,వాటాదారులకు సురక్షితమైన,ఆరోగ్యకరమైన కార్యసంస్థ అందించ డానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.భద్రత విషయంలో నిరంతరం వృద్ధికి ఈ అవార్డు నిజమైన నిదర్శనమని,సురక్షిత సంస్కృతిని సమర్ధవంతంగా అవలంభించడంలో మా సిబ్బంది నిబద్ధత ప్రశంసనీయం,వారి విజయాల పట్ల మేము చాలా గర్వపడుతున్నామన్నారు.

## శ్రీశైల మల్లన్నకు స్వర్ణరథం అందించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామికి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ ప్రశాంతిరెడ్డి దంపతులు, తమ దాతృత్వానికి మరోసారి ఘనంగా చాటారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి వారికి శుక్రవారం రథసప్తమి సందర్భంగా స్వర్ణ రథం కానుకగా అందించారు. స్వామివారి మహా కుంభాభిషేకం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో స్వర్ణ రథ ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు. దీంతో శ్రీశైల మల్లన్నకు తొలిసారిగా స్వర్ణ రథం సమకూరినట్లైంది. 23.6 అడుగుల ఎత్తులో ఉన్న ఈ స్వర్ణ రథానికి మధ్యలో బంగారు తాపడంతో చేసిన పార్వతీపరమేశ్వరులు, గణపతి, కుమారస్వామి మూర్తులను అత్యంత సుందరంగా కొలువుదీర్చారు. స్వామి, అమ్మవార్ల చుట్టూ అష్ట దిక్పాలకులను తీర్చిదిద్దారు. ముందు భాగంలో స్వారీ చేస్తున్నట్లు ఉండే రెండు పెద్ద అశ్వాలను రూపొందించారు. శివపార్వతుల విగ్రహాలకు ముందు భాగంలో కింద బ్రహ్మ విగ్రహాన్ని రూపొందించారు. దాంతోపాటు స్వర్ణరథంపై ఎనిమిది నందులు, దక్షిణామూర్తి, దుర్గ, వినాయకుడు, లింగోద్భవ శివయ్య రూపాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. అత్యంత శోభాయమానంగా కనిపించే ఈ స్వర్ణ రథాన్ని వేమిరెడ్డి దంపతులు పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ధర్మకర్తలి మండలి అధ్యక్షులు శ్రీరెడ్డి వారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వాహణాధికారి డి.పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు వేద పండితులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాధుని సేవలో మాజీమంత్రి నారాయణ దంపతులు



**నెల్లూరు,ఫిబ్రవరి16 ప్రభాతవార్త-విద్య** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని స్దానిక సంతపేట శ్రీ తల్పగిరి రంగనాధస్వామి ఆలయంలో శుక్రవారం తెలుగుదేశంపార్టీ నగరనియెజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవిలు స్వామివారికి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్ధ ప్రసాదాలను స్వీకరించి తరించారు. తొలుత ఆలయ అర్చకస్వాములు నారాయణ దంపతులకు ఆలయ మర్యాధరలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం నారాయన అక్కడ భక్తులో మాట్లాడారు. జిల్లా వాసులు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు,తెలుగుదేశం నాయకులు మామిడాలమధు, తాళ్లపాకఅనూరాధ, కప్పిరరేవతి, పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సహాయ సేవలను ఉపయోగించుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** న్యాయ సహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టుల ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక సమయం పట్టడమే కాకుండా అధిక శ్రమ, ఖర్చుతో కూడిన పని అని , ఈ ఖర్చును భరించలేక సాధారణ ప్రజలు సామాజికంగానూ, ఆర్థికంగానూ వెనుకబాటు తనానికి గురవుతున్నారని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు సచివాలయం సమావేశం మందిరంలో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని ఆదేశాల మేరకు శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ ప్రజలు నిరక్ష్యరాస్యత, ఆర్థిక అసమానత కారణాలతో న్యాయ పాలన అందుబాటులోకి లేదన్నారు. అయితే 39వ చట్టం ద్వారా నిర్థిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ప్రధానంగా , ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్ష్యరాస్యులకు, అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందజేయాలి. ఈ దిశలో ప్రభుత్వం 1987వ సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించిందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ సంస్థలను ఏర్పాటు చేసి ఉచిత సేవలను సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, మహిళలకు అందజేయాలని సంకల్పించిందన్నారు. ముఖ్యంగా బిడ్డలను పెంచి ఉద్యోగస్తులను చేసి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 2007వ సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటరీ రవి, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.